# విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి

- కౌన్సిలర్ మల్లికార్జున



కార్యక్రమంలో మాట్లాడుతున్న కౌన్సిలర్ మల్లికార్జున

తాడిపత్రిటౌన్, జులై 10 ప్రభాతవార్త

విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని 30వవార్డు కౌన్సిలర్ మల్లికార్జున పేర్కొన్నారు. గురువారం 30వవార్డులోని జూనియర్ కళాశాల, హైస్కూల్లో నిర్వహించిన పేరెంట్స్ మీటింగ్‌కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులు మత్తుపదార్థాలకు అలవాటు పడకూడదని బాగా చదువుకొని మంచి మార్కులు సాధించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వం విద్యాభివృద్ధికి ఎంతో దోహదపడుతోందని తల్లికి వందనం పథకంలో భాగంగా ప్రతి ఒక్కరికి కుటుంబంలో ఎంత మంది విద్యార్థులు ఉంటే అంతమందికి పథకం అందించడం జరిగిందన్నారు. పాఠశాలల్లో మౌలిక వసతుల విషయంలో ఎలాంటి రాజీ పడకుండా అభివృద్ధి చేయడం జరిగిందని కావునా విద్యార్థులు బాగా చదువుకోవాలన్నారు. జూనియర్ కళాశాలలో వాటర్ ట్యాంక్ సమస్య వుందని కళాశాల సిబ్బంది కౌన్సిలర్ దృష్టికి తీసుకరాగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిఐ నాయుడు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## వాహన తనిఖీలు నిర్వహించిన పోలీసులు

అనంతపురం రూరల్, జూలై 10 ప్రభాతవార్త



వాహన తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు

అనంత రూరల్ మండలం రాచనపల్లి పంచాయతీ సిండికేట్ నగర్ సమీపంలో రూరల్ మండలం ఎస్సై రాంబాబు ఆధ్వర్యంలో గురువారం పోలీసులు వాహన తనిఖీలు నిర్వహించి, లైసెన్సులు, వాహన రికార్డులను పరిశీలించి లైసెన్సులో రికార్డు లేని వాహనదారులకు చలానాలు విధించారు. ఈ సందర్భంగా ఎస్సై రాంబాబు మాట్లాడుతూ ఫోర్ వీలర్ వాహనాలు నడిపే డ్రైవర్లు అందరు తప్పకుండా లైసెన్స్ కలిగి ఉండి, వాటితోపాటు వాహనానికి సంబంధించిన రికార్డులు తప్పనిసరిగా ఉంచుకోవాలన్నారు. అదేవిధంగా టూ వీలర్ నడిపే వాహనదారులు లైసెన్సు రికార్డులతో పాటు, ఎలిమిటర్ తప్పకుండా వాడాలని వాహనదారులకు తెలియజేశారు.

## వైభవంగా గురుపౌర్ణమి వేడుకలు



యల్లనూరు, జూలై 10 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కస్తూరిబా గురుకుల పాఠశాల ఎదురుగా నూతనంగా నిర్మించిన శ్రీషిరిడిసాయిబాబా ఆలయంలో గురుపౌర్ణమి వేడుకలను గురువారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని వివిధ రకాల విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఉదయం బాబాకు అర్చకులు అభిషేకాలు, అర్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా మధ్యాహ్నహారతి, కాకడాహారతి తదితర పూజా కార్యక్రమాలతో పాటు హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి శ్రీషిరిడిసాయినాథున్ని దర్శించుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## సరస్వతి హైస్కూల్‌లో మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్



కార్యక్రమంలో మాట్లాడుతున్న దృశ్యం

పెద్దవడుగూరు, జూలై 10 ప్రభాతవార్త

పెద్దవడుగూరు మండల కేంద్రంలోని సరస్వతి హైస్కూల్‌లో మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్‌ను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు కేశవరెడ్డి, మండల తెలుగు యువత అధ్యక్షుడు నాగేశ్వరెడ్డి, పాఠశాల పూర్వ విద్యార్థి ప్రణయ్, వెల్ఫేర్ అసిస్టెంట్ అరుణ హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మారుతిప్రసాద్ మాట్లాడుతూ ఒక విద్యార్థి విజయంలో కీలకపాత్ర వహించే ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు శ్రీసరస్వతి హైస్కూల్‌లో కలవడం చాలా సంతోషంగా వుందన్నారు. సమాజానికి మంచి పౌరులను అందించాలంటే తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మధ్య సమన్వయం అవసరమన్నారు. విద్యార్థి అన్ని రంగాల్లోనూ విజయవంతం కావడానికి వున్న మార్గాలను ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కలిసి చర్చించడానికి ప్రభుత్వం ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసిందని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన తల్లిదండ్రులకు, ఉపాధ్యా యులకు, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు కేశవరెడ్డిలకు ఆయన ధన్యవాదాలు తెలి పారు. అనంతరం విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసి పాఠశాల ఆవరణంలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో పిఆర్ఒ క్రిష్ణ, ప్రధానోపాధ్యాయుడు వినయ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సాద సీదాగా మండల సర్వసభ్య సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ లోకేష్‌కుమార్

యల్లనూరు, జూలై 10 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో గురువారం ఎంపిపి గంగాదేవి అధ్యక్షతన ఎంపిడిఓ కరుణసాగర్ ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జెడ్‌పిటిసి భోగతి ప్రతాప్‌రెడ్డి హాజరయ్యారు. ఆయా శాఖల అధికారులు తమ నివేదికను సమావేశంలో చదివి వినిపించారు. డాక్టర్ లోకేష్‌కుమార్ మాట్లాడుతున్నప్పుడు ఎంపిటిసి తిమూర్తి మాట్లాడుతూ 108 వాహనాలు అందుబాటులో లేవని ఏదైనా ప్రమాదం జరిగితే సరైన సమయానికి రావడం లేదని అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. డాక్టర్ మాట్లాడుతూ గతంలో మన పిహెచ్‌సి పరిధిలోనే వుండేవని ఇప్పుడు అలా కాకుండా జిల్లా కేంద్రంలో వున్నాయన్నారు. అందుకు ఆలస్యంగా వస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ఎంపిపి-2 రమాదేవి, సూపరింటెండెంట్ వాసుదేవరెడ్డి, ఇఓఆర్‌డి మనోహర్‌బాబు, ఎంపిటిసిలు సిద్దమ్మ, లక్ష్మీదేవి, ఆదినారాయణరెడ్డి, సర్పంచులు కుళ్లాయప్పనాయుడు, ప్రభాకర్‌రెడ్డి, పెద్దనాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# భూ బాధితులకు న్యాయం చేయండి



కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లిన భూ బాధితులు

ముదిగుబ్బ, జూలై 10 ప్రభాతవార్త

ముదిగుబ్బ - పుట్టపర్తి జాతీయ రహదారి నిర్మాణం కోసం భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేయాలని గురువారం పుట్టపర్తిలో కేంద్ర వ్యవసాయశాఖామంత్రి శివరాజ్‌సింగ్‌చౌహాన్, రాష్ట్ర ఆరోగ్యశాఖామంత్రి సత్యకుమార్‌యాదవ్ దృష్టికి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందచేసి బాధిత రైతులు తమ గోడువెళ్లబోసుకున్నారు. కోట్లాది రూపాయలు విలువ చేసే భూములను రహదారి కోసం ప్రభుత్వం రైతుల నుండి సేకరించిందని అయితే ప్రభుత్వ మార్కెట్ విలువ ప్రకారం కేవలం ఎకరాకు 9 లక్షలు మాత్రమే ఇస్తున్నారని బహిరంగమార్కెట్‌లో మా భూములు కోట్లాది రూపాయలు విలువ చేస్తున్నాయని బిజెపి రాష్ట్ర అగ్రికల్చర్ రీసెర్చ్ కో కన్వీనర్ సోముల ప్రకాష్‌నాయుడు, రాష్ట్ర కార్యదర్శి రమేష్‌బాబు, జాతీయ మానవహక్కుల దక్షిణభారత రాష్ట్రాల గౌరవాధ్యక్షులు బాసినేని వెంగమేష్‌చౌదరి తెలిపారు. ఇదివరకే తమకు జరిగిన అన్యాయాన్ని అనేకమార్లు జిల్లా కలెక్టర్ దృష్టికి, ధర్మవరం ఆర్డీఓ దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేదన్నారు. సర్వం కోల్పోతున్న మాకు ప్రస్తుత మార్కెట్ ధర ప్రకారం డబ్బు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. స్పందించిన కేంద్ర వ్యవసాయశాఖామంత్రి భూములు కోల్పోతున్న మీకు ప్రభుత్వంతో చర్చించి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు.

## సమాజ భాగస్వామ్యంతోనే విద్యవికాసం సాధ్యం



పేరెంట్స్ మీటింగ్‌లో మాట్లాడుతున్న ప్రధానోపాధ్యాయురాలు

తలుపుల, జూలై 10, ప్రభాతవార్త

ప్రభుత్వ ఆదేశాల మేరకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం మండల పరిధిలోని ఓబులరెడ్డిపల్లి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల యందు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయురాలు మాట్లాడుతూ సమాజ భాగస్వామ్యంతోనే విద్యా వికాసం సాధ్యమవుతుందన్నారు విద్యార్థులు బాగా చదివి తల్లిదండ్రులకు చదువుతున్న పాఠశాలకు ఊరికి మంచి పేరు తీసుకువచ్చే విధంగా చదవాలన్నారు. పేరెంట్స్ మీటింగ్ వలన పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొందన్నారు. అనంతరం ఓబులరెడ్డిపల్లిమాజీ సర్పంచ్ జయరాం, మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ పాఠశాల ఒక దేవాలయం లాంటిది ఇక్కడ ఎటువంటి రాజకీయాలు చేయకూడదన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులతో భాగస్వామ్యమే మంచి విద్యా బుద్ధులు చెప్పే విధంగా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

## షిరిడి సాయిబాబా గురు పౌర్ణమి వేడుకలు



ప్రత్యేక అలంకరణలో బాబా, కిటికిటలాడిన భక్తులు.

నల్లచెరువు జూలై 10. ప్రభాతవార్త

మండల కేంద్రంలోని నల్లచెరువు మండల కేంద్రంలో వెలసిన షిరిడి సాయిబాబా ఆలయం నందు శ్రీ దత్త సాయి సేవా సమితి వారి ఆధ్వర్యంలో గురువారం గురు పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఉదయం బాబా వారికి అభిషేకాలు అర్చనలు గణపతి పూజ కలిస పూజా దంపతులచే శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించారు ప్రత్యేక పుష్పాలతో అలంకరించి శిరిడి సాయిబాబా వారికి పూజలు నిర్వహించి అనంతరం భక్తులకు దర్శనం ఇచ్చారు.. బాబా దర్శనం చేసేందుకు వివిధ గ్రామాల నుండి పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారి దర్శనం చేసుకున్నారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించారు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు మధ్యాహ్న హారతి మొదలు మంగళ వాయిద్యాలతో చెక్క భజనల తో సాయిబాబా కీర్తనలు ఉత్సవ విగ్రహం ను ప్రాకారోత్సవం గుడి ప్రాంగణంలో నిర్వహించారు. సాయంత్రం 6 గంటలకు ధూప దీప హారతులతో సాయిబాబా పల్లకి సేవ కార్యక్రమాలు నిర్వహించారు ఎనిమిది గంటలకు శేష హారతి తో కార్యక్రమాలతో ముగింపు పలికి.ఈ కార్యక్రమాలను శ్రీ దత్త సాయి సేవ సమితి ఆధ్వర్యంలో విజయవంతం చేశారు.

## చియ్యేడు సింగల్ విండో ప్రెసిడెంట్‌కు శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నాయకులు



లక్ష్మీనారాయణకు శుభాకాంక్షలు తెలుపుతున్న టిడిపి నాయకులు.

అనంతపురం రూరల్, జులై 10 ప్రభాతవార్త

అనంత రూరల్ మండలం చియ్యేడు సింగిల్ విండో అధ్యక్షులుగా ఎన్నికైన ఎం సి లక్ష్మీనారాయణ ను అనంతపురం రూరల్ మండలం టీడీపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు పుష్పగుచ్చం అందజేసి, శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి రాగే మురళి, మండల ప్రధాన కార్యదర్శి షేక్షావల్లి నాయుడు ,నారా అనంతయ్య తిరుపాలు, డి సి బాబు, పెద్దన్న, పూల నాగరాజు, ఎం రాము, బాలకృష్ణ ,నాగేంద్ర రామ్మూర్తి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీబుగ్గరామలింగేశ్వరునికి బిల్వపత్రార్చన

తాడిపత్రిటౌన్, జూలై 10 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామికి గురువారం బిల్వపత్రార్చన నిర్వహించారు. గురుపౌర్ణమిని పురస్కరించుకుని ఉదయం అర్చకులు మహేష్‌శర్మ, రవిశర్మ, గంగాధర్‌శర్మలు స్వామివారికి పంచామృతాభిషేకాలు నిర్వహించి వివిధ రకాల పూలమాలలతో పాటు నాగాభరణంతో ప్రత్యేక ంగా అలంకరించారు. అదేవిధంగా శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారిని అర్చకులు శంకరయ్యశర్మ, గిరిశర్మలు వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి కుంకుమార్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీసీతారామలక్ష్మణ ఆంజనేయస్వామికి, నవగ్రహాలకు అర్చకులు నందుస్వామి, రామకృష్ణశర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని, అమ్మవారిని దర్శించుకున్నారు.

# విద్యతోనే దేశాభివృద్ధి సాధ్యం

- హరీష్ పాఠశాలలో ఘనంగా పేరెంట్స్‌టీచర్స్ 2.0 సమావేశం



విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశంలో మాట్లాడుతున్న మోటార్ వాహనాలు అధికారి వరప్రసాద్

కదిరి, జులై 10 ప్రభాతవార్త

ప్రతి విద్యార్థి బాగా చదువుకొని ఉన్నత స్థానాల్లో స్థిరపడినప్పుడే దేశాభివృద్ధి సాధ్యమని కదిరి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వర ప్రసాద్ పేర్కొన్నారు. కదిరి రూరల్ పరిధిలోని ఎరుకలవాండ్ల పల్లి సమీపంలో ఉన్న హరీష్ పాఠశాలలో గురువారం మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ 2.0 నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంవీఐతో పాటు చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ సి.వి. మదన్ కుమార్, మాజీ సర్పంచ్, టీడీపీ నాయకులు కుపేంద్ర రెడ్డి, యర్రదొడ్డి పంచాయతీ కార్యదర్శి రాజశ్రీ, కదిరి సచివాలయం మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్మెంట్ వార్డు అమినిటీస్ సెక్రటరీ బాలాజీ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏపీ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ కారణంగా తల్లిదండ్రులు తమ పిల్లల చదువు విషయమై ఉపాధ్యాయులతో చర్చించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం తల్లికి వందనం పథకాన్ని తీసుకొచ్చి డ్రాపౌట్ సంఖ్యను తగ్గించిందని టీడీపీ నాయకులు కుపేంద్ర రెడ్డి పేర్కొన్నారు. విద్యార్థులు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల జ్ఞాపకశక్తి బాగుండడంతో పాటు ఆరోగ్యంగా ఉంటారని డాక్టర్ మదన్ కుమార్ తెలిపారు. జంక్ ఫుడ్స్ జోలికి వెళితే అనారోగ్యపాలవుతామని చెప్పారు. పాఠశాల ప్రిన్సిపాల్ యం.యస్. కిరణ్ మాట్లాడుతూ మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ కు హాజరైన అతిథులకు, తల్లిదండ్రులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు



ఊరేగింపు నిర్వహిస్తున్న దృశ్యం

అమడగూరు, జూలై 10 ప్రభాతవార్త

మండల కేంద్రంతో పాటు జెకెపల్లి గ్రామంలో వెలసిన శ్రీషిరిడిసాయిబాబా ఆలయాల్లో గురువారం గురుపౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేలాదిమంది భక్తులు తరలివచ్చి శ్రీషిరిడిసాయిబాబాను దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా శ్రీషిరిడిసాయి బాబా చిత్రపటాన్ని ప్రత్యేకంగా అలంకరించిన పల్లకిలో వుంచి అమడగూరు పురవీధుల్లో చెక్కభజనలు, కోలాటాలతో అంగరంగ వైభవంగా ఊరేగించి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు అర్చకులు కరణం కాంతిస్వామి, కరణం మురళిస్వామి, రెడ్డివారిపల్లి అర్చకులు ప్రసాద్, ఆలయ కమిటీ దాతలు సోలుకుంట్ల వెంకటరెడ్డి, ఇండ్లురి వెంకటరమణప్ప కుటుంబసభ్యులు, ఏ కొత్తపల్లి గ్రామస్తులు రామలింగప్ప కుటుంబ సభ్యులు, సప్లై రమేష్ కుటుంబసభ్యులు, టీ హోటల్ శేఖర్ కుటుంబసభ్యులు మెకానిక్ రఘు కుటుంబసభ్యులు డాక్టర్ సమరం, లక్ష్మినారాయణలు తీర్థప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భజన గురువు వెంకటరమణ, శాంతమ్మ, మణెమ్మ, జరిపిటి వెంకటరమణ, వల్లపి శ్రీరాములు, జవకుల ఉత్తప్ప కుటుంబసభ్యులు, దేరంగుల వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## మెగా పేరెంట్ టీచర్స్ సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న ఉపాధ్యాయులు

అమడగూరు, జూలై 10 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని జెడ్‌పిహెచ్ పాఠశాల, కెజిబివి, ఆదర్శ పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, వివిధ ప్రభుత్వ కళాశాల్లో గురువారం మెగా పేరెంట్ టీచర్స్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నాణ్యమైన విద్య అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, విద్య అందరికీ అందుబాటులో వుండేలా సిఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ విద్యా వ్యవస్థలో పెనుమార్పులు తీసుకొచ్చారన్నారు. విద్యార్థులకు సన్న బియ్యంతో నాణ్యమైన భోజనం అందించడం జరుగుతోందన్నారు. ఇంటర్ విద్యార్థులకు కూడా డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్నారన్నారు. ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అందరికీ తల్లికి వందనం పథకాన్ని వర్తింపచేయడం జరుగుతోందన్నారు. విద్యార్థులకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యామిత్ర కిట్లను అందచేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా మెగా పేరెంట్ టీచర్స్ సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

తనకల్లు, జూలై 10 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు వెంకటాచలపతి ఆధ్వర్యంలో మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ (పిటిఎం 2.0)ను గురువారం పండుగ వాతావరణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల తహశీల్దార్ సయ్యద్‌సాబుద్దీన్, రీ సర్వే తహశీల్దార్ మల్లికార్జున. ఎంపిడిఓ రామనాయక్, తెలుగు యువత అధ్యక్షులు కావాడి ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజ భాగస్వామ్యం ఉన్నప్పుడే ఏ రంగమైన అభివృద్ధి చెందుతుందని బలంగా విశ్వసించే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్ర విద్యాభివృద్ధిలో కూడా సమాజం కీలక భాగస్వామి కావాలన్నదే ఆయన ప్రధాన ఆకాంక్ష అన్నారు. తెలుగు యువత అధ్యక్షులు ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పాఠశాలలను మరింత అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో రాష్ట్రంలో ఏ ఒక్క పేద విద్యార్థి కూడా పేదరికంతో చదువు ఆగిపోకుండా కొనసాగించే విధంగా ఆలోచించి తల్లికి వందనం పేరుతో కుటుంబంలో ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి ఒక్కొక్కరికి 13 వేల చొప్పున వారి తల్లులు ఖాతాలోకి జమ చేశారన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్న సంకల్పంతో డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన పథకం ద్వారా నాణ్యమైన సన్న బియ్యంతో విద్యార్థులకు భోజనం అందించేందుకు చర్యలు తీసుకున్నారన్నారు. ప్రభుత్వం అందించే మౌలిక సదుపాయాలను వినియోగించుకొని ప్రతి ఒక్కరూ బాగా చదువుకొని ఉన్నత స్థానానికి ఎదిగి తల్లిదండ్రులకు, గురువులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్ మల్లికార్జున, ఆర్ఐలు, విఆర్ఓలు, వైద్యసిబ్బంది, రెవిన్యూ సిబ్బంది, ఎంపిడిఓ కార్యాలయం సిబ్బంది, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ రవిచంద్ర, వైస్‌చైర్మన్ నాగమణి, కమిటీ మెంబర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి బూత్ లెవెల్ అధికారులకు శిక్షణ

కదిరి, జులై 10 ప్రభాతవార్త



ప్రశంసాపత్రాన్ని అందజేస్తున్న ఆర్డీఓ

ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు బూత్ లెవెల్ ఆఫీసర్లకు రెండవ రోజు శిక్షణ కార్యక్రమం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఓటరు నమోదు అధికారి అసెంబ్లీ నియోజకవర్గం 161 వివిఎస్ శర్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా బూత్ లెవెల్ అధికారులకు వారి విధులపై శిక్షణ ఓటరు నమోదు, ఓటరు జాబితా నవీకరణపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు మురళీకృష్ణ, ఎన్నికల డిప్యూటీ తహశీల్దారు ఈశ్వర్ ప్రసాద్, డిప్యూటీ తహశీల్దారు రవినాయక్, సీనియర్ అసిస్టెంట్ విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగ సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

కదిరి, జులై 10 ప్రభాతవార్త



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈఎఫ్ నాయకులు

ఈ నెల 12న గుంటూరు జిల్లా తాడేపల్లి పట్టణంలో మాదిగ ఉద్యమానికి మార్గదర్శకులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంఈఎఫ్ ఉద్యోగ సంఘాల నాయకులు నాగేంద్రనాథ్ పిలుపునిచ్చారు. గురువారం వారు మీడియాతో మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ ఉద్యోగుల వెల్ఫేర్ అసోషియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి సత్యసాయి జిల్లా నుంచి పెద్ద ఎత్తున ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘాల నాయకులు శ్రీనాథ్, మురళీ, జయన్, గౌతమ్‌లు పాల్గొన్నారు.

బెస్త సేవా సంఘం ఆధ్వర్యంలో

## ఘనంగా వ్యాస జయంతి ఉత్సవాలు



బెస్త సేవా సంఘం నాయకులు వ్యాస జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం రూరల్, జులై 10 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా బెస్త సేవా సంఘం ఆధ్వర్యంలో బెస్తలు వేదవ్యాస మహర్షి జయంతి ఉత్సవాలు అనంతపురం నగరంలో గల గంగపుత్ర కమ్యూనిటీ హాల్ లో ఘనంగా జరుపుకున్నారు. వ్యాస మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కేవీ రమణ మాట్లాడుతూ వేదాలు రచించినాడు కావున గంగపుత్రుడైన వ్యాసుడు వేద వ్యాసుడైనాడు. పౌర్ణమి నాడు జన్మించినాడు కావున వ్యాస పౌర్ణమి లేక వ్యాస జయంతిగా పిలువబడింది. వేదాలతో పాటు మహాభారత, భాగవతాలను రచించి గురువులకే గురువు అయినాడు కావున గురు పౌర్ణమి అయ్యిందని. ఈరోజు దేశ వ్యాప్తంగా కులాలు, మతాలకతీతంగా వ్యాస పౌర్ణమిని అందరూ జరుపుకుంటున్నారని, మరీ ముఖ్యంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతి బెస్త గంగపుత్రుని ఇంటిలో,గ్రామ,మండల నియోజకవర్గ స్థాయిలలో బెస్త సేవాసంఘంఆధ్వర్యంలో వ్యాస పౌర్ణమి ఉత్సవాలను పెద్దఎత్తునజరుపుకుంటున్నారని కొనియాడారు. గంగ పుత్రుడైన వేద వ్యాసుడు వేదాలకు మూలపురుషుడు,కాల గమనానికి ఆధ్యుడు, మహాభారత,భాగవతాల సృష్టికర్త,గురువులకు గురువు. అలాంటి మహోన్నతమైన జ్ఞానశక్తి,జయంతిని,కొంతమంది కుహనా పురాణ పురుషులు షిరిడి సాయిబాబా పేరు మీదుగా మళ్లించే ప్రయత్నం చేస్తున్నారు.దానికి ప్రభుత్వాలు కూడా వంత పాడుతున్నాయి.ఇది అత్యంత దుర్మార్గం,దారుణం,ఇది ముమ్మాటికీ మన చారిత్రిక సంపద అయిన భారత ఇతిహాసాలను అపహాస్యం చేయడమే.కావున చరిత్ర చెరిగి పోకుండా,రాష్ట్ర ప్రభుత్వం గంగపుత్రుడైన "వేదవ్యాస జయంతి"ని అధికారికంగా ప్రకటించి,ఆ మహనీయుని గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలన్నారు.అంతకంటే ముందు అతనికి వారసులైన బెస్త గంగపుత్రులు ముందు వరసలో నిలబడి వేదవ్యాసుని ప్రతి ఏటా వ్యాస జయంతిని రాష్ట్రవ్యాప్తంగా,వాడవాడలా జరిపుకొని, కుహనా చరిత్రకారులకు కనువిప్పు కలిగించాలన్నారు. ఈ సందర్భంగా మాజీ బెస్త సేవా సంఘం జిల్లా అధ్యక్షులు నడిగడ్డ పుల్లయ్యని సన్మానము చేసి అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు చంద్రబాబు, ట్రెజరర్ నాగేంద్ర,గంగప్ప, జస్వంత్,రమేష్, నారాయణస్వామి, గంగాధర్, బిపి శ్రీనివాసులు,లక్ష్మీనారాయణ,శేషాద్రి,వెంకీ,పాపన్న,ఎర్రిస్వామి,కే.శ్రీనివాసులు, జయశంకర్, శంకర్,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బెస్త యశోద,గంగాదేవి ప్రసాదం తయారుచేసి పంపిణీ చేశారు.

## పండుగ వాతావరణంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశము

అనంతపురం రూరల్, జులై 10 ప్రభాతవార్త



విద్యార్థులకు విద్యార్థుల తల్లులకు మొక్కలు అందజేస్తున్న దృశ్యం

అనంత రూరల్ మండలంలోని జడ్పీ, యు పీ పాఠశాలలో జరిగిన విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం మెగా పీటీఎం 2.0 కార్యక్రమం ఆద్యంతం పండుగ వాతావరణంలో కొనసాగింది. తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు కూడా విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దడానికి కృషి చేయాలన్నారు. ముందుగా గురు పౌర్ణమిరోజున గురువు లందరికి నమస్సుమాంజలు తెలియజేయడం జరిగిందని పాఠశాల కమిటీ ఛైర్మన్ లో వైస్ ఛైర్మన్లు, నాయకులు తెలిపారు.మాట్లాడుతూ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్య వల్లనే అభివృద్ధి సాధ్యమవుతుందని నమ్మి విద్యా ర్థులు ప్రయోజకులు కావాలని, తమ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేందుకు కృషి చేయాలని తెలిపారు. ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్తే విద్యార్థులు తమ లక్ష్యాలను చేరుకోవచ్చునని సూచించారు. ప్రభుత్వం విద్యారంగంలో అనేక మార్పులు తీసుకొని వచ్చి విద్యా వ్యవస్థను పటిష్టం చేస్తున్నట్లు వారు తెలిపారు. పిల్లల భవిష్యత్తు కోసం రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో మంత్రి నారా లోకేష్ విప్లవాత్మకమైన సంస్కరణలతో అనేక పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే పేద కుటుంబాలను బంగారు కుటుంబాలుగా తీర్చిదిద్దేందుకు ముఖ్య మంత్రి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఉంటుందని విద్యార్థులు విద్యాభ్యాసం చేసి మంచి లక్ష్యాలతో ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. విద్యార్థులు మహనీయుల చరిత్ర గురించి కూడా తెలుసుకోవాలని సర్వేపల్లి రాధాకృష్ణ, డొక్కా సీతమ్మ వారి జీవితాలను ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పిల్లలకు సంబంధించిన ప్రతి విషయంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కూడా భాగస్వాములు కావాలని నాయకులు సూచించారు. జీవితంలో నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని కష్టాలను అధిగమించినప్పడే సత్ఫలితాలుసాధించవచ్చున్నారు. విద్యార్థుల తల్లులకు మొక్కలను పంపిణీ చేశారు. విద్యార్థుల తల్లులకు ముగ్గురు ఫోటోలను నిర్వహించి ఆ పోటీల్లో గెలిచిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయరాయులు, నాయకులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

06ATP27_06ATP27.qxd 10-07-2025 PM 10:27 Page 1



## శ్రీహరిపురంలో పశువులకు వ్యాక్సినేషన్

రామగిరి, జులై 10 ప్రభాతవార్త

రామగిరి మండలంలో శ్రీహరిపురం గ్రామంలో థైలేరియా వ్యాక్సినేషన్ కార్యక్రమం గురువారం నిర్వహించారు. థైలేరియాసిస్ అను వ్యాధి సంకర జాతి ఆవులలో ఎక్కువగా వస్తుంది. తీవ్రమైన జ్వరం, శోసరస కణువులు వాపు, రక్తహీనత లాంటి లక్షణాలు ఈ వ్యాధి సోకిన పశువులలో చూస్తామని తద్వారా పాలు తగ్గడం, వ్యాధి సోకిన పశువులు మరణించడం, ఎక్కువ వైద్య చికిత్స ఖర్చులు అవడం ద్వారా పాడి రైతుకు తీవ్ర ఆర్థిక నష్టాన్ని కలిగిస్తుందని పశువైద్యాధికారులు తెలియజేశారు. వ్యాధి తీవ్రతను నివారించడానికి పశు సంవర్ధక శాఖ, ఆంధ్రప్రదేశ్ వారు రూ.1440 విలువ గల రక్షా వ్యాక్-టి టీకాను ఉచితంగా సరఫరా చేస్తోందన్నారు. 3 నెలలు పైబడిన ఆవు దూడలు, 5 నెలలలోపు చూడి పశువులు, పాలిచ్చే పశువులు, ఎద్దులకు ఈ టీకాను వేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమానికి మ ఉఖ్య అతిథిగా విచ్చేసిన బి.రంగయ్య, సత్యసాయి జిల్లా బిసి సెల్ అధ్యక్షులు, పశుసంవర్ధకశాఖ, ధర్మవరం డిప్యూటీ డైరెక్టర్ డా.బి.చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి డా.యం.స్వర్ణలత, పశువైద్యులు రామగిరి, ఇ.రాజగోపాల్, విఎల్ఓ కుంటిమద్ది, సి.నాగార్జున, కె.వందన, ఎహెచ్ఎలు, ఆంజినేయులు గోపాలమిత్ర, రామాంజినేయులు, ఆఫీస్ సబార్డినేట్లు, గ్రామ పాడి రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

అగళి, జులై 10 ప్రభాతవార్త


షిర్డి సాయిని అలంకరించిన దృశ్యం

గురుపౌర్ణమిని పురస్కరించుకుని వేడుకలను అగళి మండలంలో దత్తాత్రేయ, సాయి భక్తులు ఘనంగా నిర్వహించారు. షిర్డి సాయిని వివిధ దీపాలతో అలంకరించడంతో పాటు అభిషేకాలు తెల్లవారు జామునుంచే నిర్వహజంచారు. దత్తాత్రేయ స్వామికి కూడా తెల్లవారు జామునుంచి అభిషేకాలు, పంచామృతాభిషేకాలు నిర్వహించారు. మహిళలు, పురుషులు అని తేడా లేకుండా భక్తులు విశేష సంఖ్యలో గురు పౌర్ణమిలో పాల్గొన్నారు. సాయిబాబా దేవస్థానం వద్ద దత్తాత్రేయ దేవస్థానం వద్ద ఆలయ మండలి వారు భక్తులకు అన్న ప్రసాదాన్ని ఏర్పాటు చేసి వితరణ చేశారు. గురు పౌర్ణమి అనగా గురువులను పూజించే రోజు షిర్డిసాయి పుట్టిన రోజు కాదు అని ప్రజలకు సేవలు చేయడానికి ఉద్భవించానని ఆ రోజు నుంచి గురు పౌర్ణమి వేడుకలను ప్రపంచ వ్యాప్తంగా ఘణంగా నిర్వహిస్తున్నారు.

## మండల వ్యాప్తంగా మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశాలు పండుగలా

**- తల్లిదండ్రుల పాదాలకు మొక్క ఆశీర్వాదం తీసుకున్న విద్యార్థులు**

అగళి, జులై 10 ప్రభాతవార్త


సమావేశంలో మాట్లాడుతున్న కళాశాల కమిటీ సభ్యులు కార్యదర్శి, కరస్పాండెంట్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. అగళి కెజిఎ గుప్తా కళాశాల, పాఠశాలలో మెగా పేరెంట్స్, టీచర్స్ ఆత్మీయ సమావేశానికి విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. కళాశాలను, పాఠశాలను రంగురంగు పూలతో మామిడి, అరటి తోరణాలతో అలంకరించారు. ఈ మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం సందర్భంగా గత ఐదు రోజులుగా విద్యార్థులకు ఆటల పోటీలు, నృత్య ప్రదర్శనలు, వక్తృత్వపు పోటీలు, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు కళాశాల యాజమాన్యం బహుమతులను ప్రధానం చేసింది. అదే విధంగా విద్యార్థుల తల్లిదండ్రులకు ముగ్గుల పోటీలను పెట్టి వారికి సైతం బహుమతులను ప్రధానం చేశారు. అగళి ఆదర్శ పాటశాల, కెజిబివి పాఠశాలలో సైతం వేడుకల ఈ సమ్మేళనాలు జరిగాయి. ఇరిగేపల్లి ఉన్నత పాఠశాలలో సర్పంచు లక్ష్మమ్మ లింగరాజు, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్, మంజుచరణ్, ప్రధానోపాధ్యాయులు రాఘవేంద్ర, విద్యార్థుల తల్లిదండ్రులు కార్యక్రమంలో పాల్గొని వేడుకలను నిర్వహించారు. అగళి ఉన్నత పాఠశాల, మధూడి ఉన్నత పాఠశాల, ఇనగలూరు, ఆర్‌జి హళ్లి, పి.బ్యాడిగెర ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రుల మెగా సమ్మేళనం బాగా జరిగాయి. మధూడి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసేగౌడ, విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. అగళి ఆదర్శపాఠశాలలో ప్రత్యేకంగా విద్యార్థులు తమ తల్లుల పాదాలను కడిగి, నమస్కరించారు. ఈ వేడుకల్లో కెజిఎ గుప్తా కార్యదర్శి శ్రీనివాస్, కరస్పాండెంట్ హనుమంతరాయప్ప, ప్రిన్సిపాల్ రఘురామ్, ఉప ప్రిన్సిపాల్ నాగేంద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఆహ్లాదకర వాతావరణంలో ఘనంగా మెగా తల్లిదండ్రుల సమావేశం 2.0 కార్యక్రమం

**- విద్యార్థులు బాగా చదివి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలి - ప్రిన్సిపల్ స్వర్ణలత..**


మాట్లాడుతున్న డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్ ఎం.జనార్ధన్ రావు

చెన్నేకొత్తపల్లి, జూలై 10 ప్రభాతవార్త


కార్యక్రమంలో మాట్లాడుతున్న విద్యార్థిని

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పాఠశాలలలో చేపట్టిన మెగా తల్లిదండ్రుల సమావేశం 2.0 కార్యక్రమం, ఆహ్లాదకరమైన వాతావరణంలో చెన్నేకొత్తపల్లి ఆదర్శ పాఠశాల, అలాగే, కస్తూర్బాలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఇలాంటి వాతావరణంలో ఉన్న విద్యార్థులు బాగా చదివి చెన్నేకొత్తపల్లి ఆదర్శ పాఠశాలకు మంచి గుర్తింపు తీసుకురావాలని కళాశాల ప్రిన్సిపల్ స్వర్ణలతఅన్నారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా డివిజనల్ డెవలప్మెంట్ఆఫీసర్ ఎం.జనార్ధన్‌రావు, చెన్నేకొత్తపల్లిఎంపీడీవో బాలకృష్ణుడు, హాజరయ్యారు. ఈసందర్భంగా వారుమాట్లాడుతూ.. ప్రైవేటు పాఠశాల కంటేఎక్కువగా ప్రభుత్వపాఠశాలలో విద్యార్థులకు సౌకర్యాలు కల్పిస్తున్నా యని వాటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అలాగే ప్రభుత్వం డొక్కాసీతమ్మపేరుతో మధ్యాహ్నభోజనాన్ని సన్నబియ్యంతో మంచి భోజనం అందిస్తుందని అన్నారు. అలాగే విద్యార్థులపట్ల బాధ్యత వారి తల్లిదండ్రులు కూడా వహించాలని అన్నారు. అలాగే విద్యా విధానాలపై, సైబర్, డ్రగ్స్ లాంటి వాటిపై కూడా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి అందులో గెలుపొందిన వారికి మొదటి, ద్వితీయ బహుమతులు అందజేశారు. అలాగే పురుషులకు తాడులాగలు పోటీలు నిర్వహించారు. అలాగే ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులకు, పాదాభివందనం చేయడం, తల్లి పేరు మీద చెట్లు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## టిడిపి కార్యకర్త కుటుంబాన్ని పరామర్శ

అమరాపురం జులై 10 ప్రభాతవార్త


పూలమాలలు వేస్తున్న దృశ్యం

మండల పరిధిలోని ఆలదపల్లి గ్రామం నందు టిడిపి కార్యకర్త ఈరనాగవ్వ(40) అనారోగ్యంతో మృతి చెందడంతో తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ జెడ్పిటిసి నరసింహ మూర్తి, మాజీ మండల కన్వీనర్ లు శివ రుద్రప్ప, గణేష్, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు జయ కుమార్, మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి, టిడిపి యువ నాయకుడు నాగోనపల్లి మంజునాథ్, మాజీ సర్పంచ్ పాండు రంగప్ప, సప్లయర్స్ రఘు, రామ్మూర్తిలు అతని భౌతిక కాయనికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. తెలుగుదేశం పార్టీ మీ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటుందని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు.

## మండలంలో వైభవంగా గురుపౌర్ణమి వేడుకలు

బత్తలపల్లి, జూలై 10 ప్రభాతవార్త


బత్తలపల్లిలో పూజలు అందుకుంటున్న పిరిసాయి బాబా మూలవిరాట్

గురుపౌర్ణమిని పురస్కరించుకొని మండలంలోని సాయిబాబా ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఆలయాలను వివిధ రకాల పూలతో భక్తులు అందంగా అలంకరించారు. గురువారం మండల కేంద్రంలోనూ, రామాపురం, సంఘమేశ్వ రక్షేత్రంలోనూ, సాయిబాబా ఆలయాలలో అర్చకులు ఉదయం నుంచి అభిషేకాలు. అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని సద్గురు సాయినాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు లలితా సహస్రనామ పారాయణం చేసి, సామూహిక సాయి వ్రతాలు, హారతి కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ కమిటి నిర్వహకులు ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సాయంత్రం సాయిబాబా ఉత్సవ విగ్రహాన్ని అందంగా అలంకరించిన ట్రాక్టర్లో గ్రామోత్సవం నిర్వహించారు. ఆదేవిధంగా శివాలయంలో, కొల్లాపురమ్మ, బళ్లారి దుర్గమ్మ ఆలయంలోనూ, గంటాపురం అప్పస్వామి ఆలయంలోనూ వేడుకలను వైభవంగా నిర్వహించారు. మాల్యదంతంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు శ్రీమతమ్మ, రామాపురం నెప్పల్లి వెంకటాచలపతి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచును పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి

బత్తలపల్లి, జూలై 10 ప్రభాతవార్త


సూర్యనారాయణరెడ్డిని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

మండలంలోని సంగాల మాజీ సర్పంచు సూర్యనారాయణరెడ్డి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి గురువారం పరామర్శించారు. గత కొద్ది రోజులుగా ఆనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఆయన స్వగృహానికి చేరుకుని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. జాగ్రత్తగా ఆరోగ్యం కాపాడుకోవాలని ధైర్యం చెప్పారు.

## పండుగ వాతావరణం లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం

**అతిథులుగా పాల్గొన్న ప్రజాప్రతినిధులు, నాయకులు**

అమరాపురం జూలై 10 ప్రభాతవార్త


కేజీబీవీ లో ఎంపీపీ జడ్పిటిసి దృశ్యం

మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలల్లో గురువారం తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం గురువారం పండుగ వాతావరణం లో జరుపుకున్నారు. ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపాల్ హనుమయ్య అధ్యక్షతన జరిగిన సమావేశానికి టిడిపి మండల కన్వీనర్ కృష్ణమూర్తి, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు జయకుమార్, స్టూడియో హనుమంతు, డీలర్లు దాదాపీర్ నాగరాజు, పాఠశాల కమిటీ రాధమ్మ, నాగన్న లు: పాల్గొన్నారు. ఆట పోటీల్లో విజేతలకు బహుమతులను మాజీటిడిపి కన్వీనర్ గణేష్, మండల క్లస్టర్ కో కన్వీనర్ మంజు తారక్, నాయకులు చన్న బసప్ప,కృష్ణ, హనుమంతు, రామ్మూర్తి తదితరులు అందజేశారు. ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.కేజీబీవీ పాఠశాలలో ప్రిన్సిపాల్ జానకి ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి ఎంపీపీ ఈరన్న, జడ్పిటిసి పిఆర్ నరసింహామూర్తి, జయ కుమార్, డీలర్ రమేష్, పాఠశాల కమిటీ సభ్యులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ అపర్ణ ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి ఎంపీపీ, జడ్పిటిసి, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు, మండల క్లస్టర్ కో కన్వీనర్ చెన్నప్ప మరియు పాఠశాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు. జూనియర్ కళాశాల లో ప్రిన్సిపాల్ రామకృష్ణ నాయక్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి టిడిపి మండల కన్వీనర్ కృష్ణమూర్తి, మాజీ కన్వీనర్ శివ రుద్రప్ప, స్టూడియో హనుమంతు, జయ కుమార్, రామలింగేశ్వర తో పాటు కమిటీ సభ్యులు తల్లిదండ్రులు,ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. ఉన్నత పాఠశాల లో ప్రధానోపాధ్యాయుడు రవీంద్ర ఆధ్వర్యంలో జరిగిన సమావేశం నందు పాఠశాల కమిటీ అధ్యక్షుడు దేవరాజ్. ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి, గుమ్మన్న, గోవిందప్ప, ఎస్సీ హాస్టల్ వార్డెన్ మాధవి, రిటైర్డ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతి పాఠశాలలోనూ తల్లిదండ్రులకు చెట్ల యొక్క ప్రాధాన్యతను వివరించి మొక్కలను అందజేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లు రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణం లో తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశాన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల్లో నిర్వహించడం హర్షనీయమన్నారు. విద్యను ప్రోత్సహించాలని ఉద్దేశంతో తల్లికి వందనం కార్యక్రమాన్ని ప్రారంభించడంతోపాటు విద్యాబోధన అందించడానికి ప్రభుత్వ పాఠశాలను తీర్చిదిద్దుతున్నట్లు వారు పేర్కొన్నారు.పాఠశాలల అభివృద్ధికి తల్లిదండ్రులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా విద్యార్థులకు ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యాబోధన అందించి విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దాలని కోరారు. అనంతరం ప్రతి పాఠశాలలను విద్యార్థులు సాంస్కృతి కార్యక్రమాలను నిర్వహించారు. అదేవిధంగా తల్లిదండ్రులకు ఆట పోటీలను ఉపాధ్యాయులు నిర్వహించారు. ఆయా పాఠశాలల్లో పాఠశాల ప్రగతిని ప్రిన్సిపాల్ లు, ప్రధానోపాధ్యాయులు తల్లిదండ్రులకు వివరించారు.

## భక్తిశ్రద్ధలతో గురు పౌర్ణమి వేడుకలు..

మడకశిర టౌన్ జూలై 10 ప్రభాతవార్త


ప్రత్యేక పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజు సతీమణి ఉమాదేవి.మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

గురు పౌర్ణమి వేడుకలను భక్తి శ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. గురువారం మడకశిర పట్టణంలోని శ్రీ సాయిబాబా మందిరంలో గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ గురు పౌర్ణమి వేడుకలకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే రాజు, సతీమణి ఉమాదేవి.వారి కుటుంబ సభ్యులు. మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి. తదితరులు హాజరై ప్రత్యేక పూజలో పాల్గొన్నారు.గురు పౌర్ణమిని పురస్కరించుకొని తెల్లవారు జాము నుండే సాయిబాబా దేవాలయానికి భక్తులు పొటెత్తారు.పూలతో బాబా మందిరాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. సుప్రభాతం, అభిషేకం, సాయంకాలభక్తులు అధిక సంఖ్యలో తరలిరావడంతో దేవాలయ ఆవరణ కిటకిటలాడింది. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజు. మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు మాట్లాడుతూ: ఎలాంటి లాపేక్ష, ఏది ఆశించకుండా గురువు తన శిష్యుడికి విద్యను నేర్పిస్తారు. దాంతో శిష్యుడు తన సర్వస్వం గురువుకే అంకితం చేస్తాడు. ఇదీ గురు శిష్యుల సంబంధం, ఏ రకమైన పేగుబంధం లేని పరమాత్మ సంబంధమని పేర్కొన్నారు. ఈ గురు పౌర్ణమి పూజ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, కౌన్సిలర్లు నరసింహరాజు, ఉమాశంకర్ ,సుభద్ర నాగేంద్ర .మేఘన రమేష్ , హనుమంతు ,శ్రీనివాసులు, మాధవరాజు. ఓబులేష్ ఖిపట్టణ అధ్యక్షుడు నాగరాజు, పుల్లయ్య,అక్కంపల్లి బాబు,ఆలయ కమిటీ సభ్యులు సన్నిరప్ప ,ఆలయ కమిటీ ఛైర్మన్ చంద్రశేఖర్ రెడి, నాయకులు,కార్యకర్తలు, భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## విలువలతో కూడిన విద్య సమాజానికి చాలా అవసరం


పోటీలో గెలుపొందిన విద్యార్థుల తల్లిదండ్రులకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

వజ్రకరూరు జూలై 10 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తల్లిదండ్రులు టీచర్ల సమావేశ కార్యక్రమంలో భాగంగా గురువారం మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో మెగా పిటిఎ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా విద్యార్థుల తల్లిదండ్రులకు ఆటల పోటీలు ముగ్గుల పోటీలు నిర్వహించారు. వక్తలు ప్రసంగిస్తూ నేటి పరిస్థితుల్లో విలువలతో కూడిన విద్య సమాజానికి చాలా అవసరం అన్నారు. విద్యతో సంపాదించడమే కాకుండా సేవ చేయడం కూడా నేర్చుకోవాలి అన్నారు. విద్యార్థి దశ నుంచే లక్ష్యసాధనకు కృషి చేయాలన్నారు. పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచ్ మోనాలిసా , జనసేన పార్టీ మండల కన్వీనర్ చెన్నకేశవులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్లు, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి


మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప

గుడిబండ జులై 10 ప్రభాతవార్త

మండల పరిధిలోని శంకరగల్లు, రాళ్ళపల్లి పంచాయతీ లలో సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు లక్ష్మీనరసప్ప తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు శుక్రవారం శంకరగల్లు,రాళ్ళపల్లి గ్రామ పంచాయితీ లలో నిర్వహించే సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమంలో మడకశిర ఎంఎల్ఏ ఎంఎస్ రాజు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి హాజరవుతారని కావున మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## వైభవంగా గురు పౌర్ణమి వేడుకలు

వజ్రకరూరు జూలై 10 ప్రభాతవార్త


సాయిబాబా చిత్రపటాన్ని గ్రామ వీధులలో ఊరేగింపు

మండల కేంద్రంలోని శ్రీ శిరిడి సాయిబాబా ఆలయం లో గురువారం గురు పౌర్ణమి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. వివిధ రకాల పుష్పాలతో ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. తెల్లవారుజామున హారతి, సుప్రభాత సేవ, పంచామృతాభిషేకాలు అర్చనలు నిర్వహించారు.సామూహిక సత్యనారాయణ వ్రతాన్ని భక్తులతో చేయించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. సాయంత్రం స్వామి వారి చిత్రపటాన్ని రథంలో ఉంచి భక్తులు లాగుతూ గ్రామ వీధులలోఊరేగించారు. పారిశుద్ధ కార్మికులకు, సాధువులకు, వృద్ధులకు పారా విశ్వనాథ్, పారా రామచంద్రమూర్తి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో వస్త్ర దానం చేశారు. ఓం సాయి శ్రీ సాయి జయ జయ సాయి అంటూ ఆలయ పరిసర ప్రాంతాలు మారుమ్రోగాయి.

## ఉరవకొండలో ఒక మెస్తారు వర్షం..!

ఉరవకొండ, జూలై 10 ప్రభాతవార్త


ఉరవకొండలో గురువారం సాయంత్రం వర్షం కురుస్తున్నప్పటి దృశ్యం

ఉరవకొండలో గురువారం సాయంత్రం ఒక మోస్తారు వర్షం కురిసింది. గత కొన్ని రోజులుగా నిత్యం ఆకాశం మేఘావృతం అవుతున్నా వర్షం జాడే లేకపోగా ఉక్కపోతతో జనం ఇబ్బందులు పడ్డారు. ఈ క్రమంలోనే సాయంత్రం 4.30 ప్రాంతం నుండి దాదాపు అరగంటపాటు ఒక మోస్తారు వర్షం కురవడంతో వాతావరణం కాస్త చల్లబడింది. కాగా గ్రామాల్లో వర్షం జాడే లేకపోవడంతో ఖరీఫ్ పంటల సాగు మందకొడిగా సాగుతోంది. ఈనెలాఖరులోగా భారీ వర్షాలు కురవకపోతే ఖరీఫ్ పంటల సాగు కష్టమేనని చెబుతున్నారు.

## సంక్షేమ వసతి గృహాల విద్యార్థుల సమస్యలు పరిష్కరించండి

**-ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌కు పీఎస్ఎఫ్ వినతి**


మంత్రి పయ్యావుల కేశవ్‌కు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

ఉరవకొండ, జూలై 10 ప్రభాతవార్త

ఉరవకొండ నియోజకవర్గంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ వసతి గృహాల విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌కు పీఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులు గురువారం ఉరవకొండలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ఉపాధ్యక్షులు హిరణ్య మాట్లాడుతూ అనేక వసతి గృహాలకు సొంత భవనాలు, మౌళిక వసతులు లేవని దీంతో విద్యార్థులు ఇబ్బందులు పడాల్సి వస్తోందన్నారు. సౌకర్యాల గూర్చి వార్డెన్లను అడిగితే నిధులు లేవని చెబుతున్నారని మంత్రికు వివరించారు.

## నియోజకవర్గ అభివృద్ధిలో ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి పాత్ర కీలకం..!

**-అర్హత, తమస్థాయి తెలుసుకోకుండా మాట్లాడితే చూస్తూ ఊరుకోం**

**-గుర్తింపు ఉంది కాబట్టే శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ ఛైర్మెన్‌ను చేశారు -టీడీపీ నాయకులకై మండిపడిన వైఎస్సార్‌సీపీ నాయకులు**


విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

ఉరవకొండ, జూలై 10 ప్రభాతవార్త

ఉరవకొండ నియోజకవర్గ అభివృద్ధిలో ఎమ్మెల్సీ, శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ ఛైర్మెన్ వై.శివరామిరెడ్డి పాత్ర కీలకమైందని ఆయన 1999 నుండి ఇప్పటివరకు పదవుల్లో ఉన్నా లేకున్నా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారని అలాంటి ఉన్నత విలువలు, అకుంఠిత దీక్ష, పట్టుదల కలిగిన వ్యక్తి గూర్చి స్థాయి, అర్హత లేని వ్యక్తులు మాట్లాడితే చూస్తూ ఊరుకోమని వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. పట్టణంలోని స్థానిక ఆర్అండ్‌బీ అతిథిగృహం ఆవరణంలో గురువారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మార్కెట్ యార్డు మాజీ ఛైర్మెన్ ఎం.వి.రమణ యాదవ్, రేణుమాకులపల్లి సర్పంచ్ బోయ రామాంజినేయులు, మాజీ ఎంపీపీ ప్యాపిలి తిప్పయ్య, మాజీ ఎంపీటీసీ బి.విజయ్‌కుమార్, మాజీ వార్డు సభ్యుడు ఎం.పెద్దన్న, సీనియర్ నాయకులు నెరమెట్ల తిప్పారెడ్డి, చిన్నముష్టూరు ఎ గ్రిస్వామి, పాల్తూరు మాలింగ, వెలిగొండ బుషప్ప, డోనేకల్లు రాంబాబు, ఆమిద్యాల చెన్నారెడ్డి, హోతూరు దేవేంద్ర తదితరులు మాట్లాడారు. వై.శివరామిరెడ్డి ఒకసారి ఎమ్మెల్యేగా, రెండు సార్లు ఎమ్మెల్సీగా పనిచేశారని ఆయన ఉరవకొండ ప్రభుత్వాసుపత్రిను అప్‌గ్రేడ్ చేయించడం, గ్రామాల్లో పీహెచ్‌సీలు ఏర్పాటు చేయించడం, విద్యుత్ సబ్ స్టేషన్లు, పాఠశాలల భవనాలు, రోడ్లు, అంగన్‌వాడీ సెంటర్లు ఏర్పాటుతోపాటు పీఏబీఆర్ నుండి 86 కోట్లతో తాగునీటి పథకం తీసుకురావడం జరిగిందన్నారు. వైఎస్సార్‌సీపీలో స్థాయి ఉందికాబట్టే వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ఆయన సోదరులు ముగ్గురికి ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చినా వై.శివరామిరెడ్డిను ప్రత్యేకంగా పిలిచి ఎమ్మెల్సీ ఇచ్చి మండలి ప్రివిలేజ్ కమిటీ ఛైర్మెన్‌ను చేశారన్నారు. అంగన్‌వాడీ పోస్టులను అమ్ముకున్న ఘనత టీడీపీ వారిదేనని వారికి ఎమ్మెల్సీను విమర్శించే హక్కు ఎక్కడుందన్నారు. జల్‌జీవన్ మిషన్ కింద తాగునీటి పథకాలు మంజూరు చేయించింది వాస్తవమో కాదో గతానికి వెళ్లి ఒక్కసారి రికార్డులను పరిశీలిస్తే తెలుస్తుందన్నారు. టీడీపీ నాయకులు వారి నాయకుల మెప్పు కోసం కాకుండా వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని హితవు పలికారు. ఈ సమావేశంలో హెచ్.బసవరాజు, ఎం.రామాంజినేయులు, ఆమిద్యాల గణేష్, వన్నప్ప, నారాయణ, పాల్తూరు శీనా, ఉండబండ భాస్కర్, చాబాల గురు, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## గురుపౌర్ణమి నాడు...వ్యాస మహర్షి గురుపూజోత్సవం

**- ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షుడు జిఎం శేఖర్, ఘనంగా సత్కారం**

గోరంట్ల, జూలై 10 ప్రభాతవార్త


కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్

ఆషాడమాసం గురుపౌర్ణమి పురస్కరించుకుని గుమ్మయ్యగారిపల్లి, గోరంట్లలో వెలసిన మారెమ్మ దేవాలయంలో వ్యాస మహర్షి పూజా కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రజా అభిమాని నిత్యం ప్రజల్లో వుండే శ్రీసత్యసాయి జిల్లా బిజెపి అధ్యక్షులు జిఎం శేఖర్ విచ్చేశారు. ఆయనను మారెమ్మ గుడి ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ దేవరాజు శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం జిఎం శేఖర్ గురుపౌర్ణమి విశిష్టతను గురుపౌర్ణమికి విచ్చేసిన భక్తాదులకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పెనుగొండ నియోజకవర్గ కన్వీనర్ శ్రీనివాస్, గోరంట్ల మండల బిజెపి అధ్యక్షులు లక్ష్మినారాయణ, ఎస్ఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ లక్ష్మినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

గుత్తి, జూలై 10 ప్రభాతవార్త



గుత్తి, గుత్తి ఆర్ఎస్‌లో గురుపౌర్ణమి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని శ్రీషిరిడిసాయిబాబా ఆలయంలో, గుత్తి ఆర్ఎస్‌లో సాయిబాబా దేవాలయంలో గురుపౌర్ణమి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిబాబా ప్రతిమకు పంచామృతం, సుగంధ ద్రవ్యాలతో అభిషేకాలను ఆలయ అర్చకులు నిర్వహించారు. అనంతరం శ్రీషిరిడిసాయిబాబాను వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం కాగడ హారతి అష్టోత్తర నామావళి, తదితర పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు పాల్గొని భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం స్వామివారి పల్లకి సేవ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున భక్తాదులు పాల్గొన్నారు.

# స్మశాన వాటిక సమస్య పరిష్కరించిన అధికారులు



స్మశాన వాటికను పరిశీలిస్తున్న దృశ్యం

**అమరాపురం జూలై 10 ప్రభాతవార్త**

అమరాపురం మండలం వీరాపురం గ్రామంనకు స్మశాన వాటిక స్థలం లేక ప్రజలు నాన్న ఇబ్బందులు పడుతున్న విషయాన్ని స్థానిక నాయకులు ఎమ్మెల్యే ఎంఎస్ రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి దృష్టికి తీసుకెళ్లడంతో సమస్య పరిష్కారం అయినట్లు టిడిపి నాయకులు తెలిపారు. అనేక సార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్ళిన పట్టించుకోకపోవడం జరిగిందన్నారు. నేటి వరకు అగమ్య గోచరంగా ఉన్న సమస్యను స్థానిక శాసనసభ్యులు, మాజీ శాసనమండలి సభ్యులు సమస్యను తెలియజేయగానే స్పందించినందున తహశీల్దారు లక్ష్మీనరసింహం సంబంధిత సర్వేయర్లు మంజునాథ్, నాగార్జునలు సర్వేనెంబర్ 644,645లో 93 సెంట్ల స్థలంను గురువారం కేటాయించడం జరిగింది. వీరాపురం గ్రామస్తులు స్థానికటిడిపి నాయకులు క్లస్టర్ కో కన్వీనర్ చెన్నప్ప, డీలర్ రమేష్ మాజీ డీలర్ రఘునాథ్, ఈశ్వరప్ప,గోవింద్, రంగనాథ్ ,శివకుమార్ నాగరాజ్, శివన్న తదితరులు ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా పేరెంట్,టీచర్ మెగా సమావేశం



బత్తలపల్లి గురుకుల పాఠశాలలో తల్లి పాదాలకు అభివాదం చేస్తున్న విద్యార్థులు

**బత్తలపల్లి, జూలై 10 ప్రభాతవార్త**

మండలంలోని అన్ని ప్రభుత్వ. ప్రవేట్ పాఠశాలల్లో గురువారం ప్రభుత్వ ఆదేశాల మేరకు పీటీఎం2.0 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో ఆయా పాఠశాలల తల్లిదండ్రుల కమిటి చైర్మన్ల ఆధ్వర్యంలో హెచ్ఎంలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో కమిటీ ఛైర్మన్లు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన తల్లికి వందనం కార్యక్రమం గురించి విశదీకరించారు. తల్లి పాదాలకు అభివాదం చేశారు. బత్తలపల్లిలోని మహాత్మా జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాలలో జడ్పిటిసి కోడి సుధా ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థుల పట్ల తల్లిదండ్రుల బాధ్యతను వివరించారు. అనంతరం విద్యార్థులు తల్లి పాదాలకు పూజలు నిర్వహించి అభివాదం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు చాముండేశ్వరి, సుధాకర్ నాయక్, ప్రజా ప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# 15న జరిగే జైకిసాన్ కృషి సహకార్‌కు విచ్చేయండి

**-మంత్రి పయ్యావుల కేశవ్‌కు జైకిసాన్ ఫౌండేషన్ ఆహ్వానం**

**ఉరవకొండ, జూలై 10 ప్రభాతవార్త**



మంత్రి పయ్యావుల కేశవ్‌కు ఆహ్వానపత్రిక అందిస్తున్న దృశ్యం

ఈనెల 15వ తేదీన జై కిసాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉరవకొండ పట్టణంలోని యాదవ కళ్యాణ మండపంలో ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరిగే జైకిసాన్ కృషి సహకార్ ఒకరోజు మెగా వ్యవసాయ శిక్షణ కార్యక్రమానికి విచ్చేయాలని రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌ను జై కిసాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాగమల్లి ఓబులేష్ ఆహ్వానించారు. మెగా పీటీఎం-2.0 కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన మంత్రిను కలిసి ఆయన ఆహ్వాన పత్రిక అందించారు. ఈ సందర్భంగా నాగమల్లి ఓబులేష్ మాట్లాడుతూ రైతు కుటుంబాల ఆరోగ్య పరిరక్షణకు ఆరోగ్య శిబిరాలు, వ్యవసాయాధికారులు, శాస్త్రవేత్తలు, ఉద్యాన శాఖ అధికారులు, పశుసంవర్ధకశాఖ అధికారులతో మెలకువలు, సలహాలు, సూచనలు, స్టేట్ బ్యాంకు అధికారులతో అవగాహన కార్యక్రమాలు, ప్రముఖ కంపెనీల ఉత్పత్తుల ప్రదర్శన, మహిళా రైతులకు పసుపు కుంకుమ తదితర కార్యక్రమాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం జరుగుతోందని ఆయన మంత్రికు వివరించారు.

# పీఠాధిపతి గురు మహాలింగప్పను సన్మానించిన బీజేపీ నాయకులు

**-గురుపౌర్ణమి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు**



వెలిగొండ సిద్దేశ్వరస్వామి ఆలయ పీఠాధిపతి గురు మహాలింగప్పను సన్మానిస్తున్న బీజేపీ నాయకులు

**ఉరవకొండ, జూలై 10 ప్రభాతవార్త**

మండల పరిధిలోని వెలిగొండ గ్రామంలోగల గురుసిద్ధావధూతల ఆలయ పీఠాధిపతి గురు మహాలింగప్పస్వామిను బీజేపీ నాయకులు సన్మానించారు. గురు పౌర్ణమి సందర్భంగా గురువారం ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పీఠాధిపతి గురు మహాలింగప్పస్వామికు శాలువాకప్పి పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మాదినేని లక్ష్మినారాయణ, నాయకులు నిరంజన్‌గుప్త, రమేష్, సురేష్, సిద్దప్ప, హరిప్రసాద్, ధను తదితరులు పాల్గొన్నారు.

# టీ తాగుతూ కుప్పకూలి బేల్దారి మృతి

**గుత్తి, జూలై 10 ప్రభాతవార్త**

పట్టణంలోని కర్నూల్ రోడ్డులో వున్న హోటల్ వద్ద వేణు (45) అనే బేల్దారి టీ తాగుతూ కుప్పకూలి కిందపడి మృతి చెందాడు. పట్టణంలోని కుమ్మరవీధికి చెందిన బేల్దారి వేణు గురువారం స్థానిక కర్నూల్ రోడ్డు హోటల్ వద్ద టీ తాగుతుండగా ఉన్నఫలంగా కింద పడిపోయాడు. వెంటనే స్థానికులు ప్రభుత్వాసుపత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. అయితే మృతుడు గుండెపోటుతో మృతి చెంది వుండవచ్చని వైద్యులు భావిస్తున్నారు. వేణు మృతి చెందిన విషయం తెలిసిన వెంటనే కుటుంబసభ్యులు ఆసుపత్రి వద్ద బోరున విలపించారు. మృతునికి భార్య, ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు వున్నారు.

# ఘనంగా వ్యాస పౌర్ణమి వేడుకలు

**-వ్యాస మహర్షి చిత్రపటానికి పూజలు చేసిన బెస్త సేవా సంఘం**



వ్యాస మహర్షి చిత్రపటానికి పూజలు చేసిన బెస్త సేవా సంఘం నాయకులు

**ఉరవకొండ, జూలై 10 ప్రభాతవార్త**

ఉరవకొండ పట్టణంలో గురువారం వ్యాస పౌర్ణమి వేడుకలు నియోజకవర్గ బెస్త సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. సంఘం కార్యాలయంలో జరిగిన వేడుకలకు భారత చైతన్య యువజన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ బెస్త పవన్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరుకాగా వ్యాస మహర్షి చిత్రపటానికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాస పౌర్ణమిను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బెస్త సేవా సంఘం నియోజకవర్గ అధ్యక్షులు తిప్పయ్య, కార్యదర్శి ఎర్రిస్వామి, గౌరవ అధ్యక్షులు రామన్న, మండల అధ్యక్షులు హరిప్రసాద్, నాయకులు రామాంజినేయులు, వెంకటేష్, పక్కీరప్ప, రామన్న, రవి, సర్వేష్, రామాంజి, ఎర్రిబాబు, అనీల్, మురళి, భీమలింగ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# స్థానికంగా పనిచేస్తున్న ఆర్టీసీ ఉద్యోగులకు ఇళ్ల స్థలాలు ఇవ్వండి

**-మంత్రి పయ్యావుల కేశవ్‌కు విన్నవించిన ఉద్యోగులు**



మంత్రి పయ్యావుల కేశవ్‌కు వినతిపత్రం అందిస్తున్న ఉద్యోగులు

**ఉరవకొండ, జూలై 10 ప్రభాతవార్త**

గత 20 సంవత్సరాలుగా ఏపీఎస్ ఆర్టీసీ ఉరవకొండ డిపోలో పనిచేస్తూ సొంత ఇళ్లులేక చాలీచాలని జీతాలతో ఇబ్బందులు పడుతున్న ఉద్యోగులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌కు తెలుగుదేశం పార్టీ అనుబంధ సంఘమైన ఏపీపీటీడీ కార్మిక పరిషత్ విన్నవించింది. ఉరవకొండలో మంత్రిను కలిసిన ఉద్యోగులు ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్మిక పరిషత్ డిపో అధ్యక్షులు బి.ఆర్.ఆంజనేయులు, కార్యదర్శిఎ.వెంకటేశులు, రాష్ట్రకార్యదర్శి ఇ.డి.ఆంజనేయులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆర్టీసీ ఉద్యోగులకు 43శాతం జీతాలు ఇచ్చిన తరువాత తమ జీవితాలు కొంత మెరుగుపడ్డాయన్నారు. డిపోలో స్థానికంగా ఉంటూ పనిచేస్తున్న ఉద్యోగులందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రీజియన్ నాయకులు సంగప్ప, ఎర్రిస్వామి, డిపో నాయకులు మధు, ఎల్.వి.స్వామి, రామన్న, నాగేంద్ర, బి.ఎల్.నారాయణ, హెచ్.రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

# శాకంబరిదేవిగా దర్శనమిచ్చిన దుర్గాభవాని అమ్మవారు

**-ఆషాడ పౌర్ణమి సందర్బంగా ప్రత్యేక పూజలు**

**ఉరవకొండ, జూలై 10 ప్రభాతవార్త**



పట్టణంలోని స్థానిక వెలుగు కార్యాలయ భవనం ప్రక్కనగల దుర్గాభవాని ఆలయంలో అమ్మవారు గురువారం శాకంబరిదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సర ఆషాడ పౌర్ణమిను పురస్కరించుకొని అమ్మవారి మూలవిరాట్‌ను వివిధ రకాల కూరగాయలు, ఆకుకూరలు, ఫలాలతో ప్రత్యేక అలంకరించి విశేష పూజలు నిర్వహించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు చెందిన వందలాది మంది భక్తులు అమ్మవారి దివ్యమంగళ స్వరూపాన్ని దర్శించుకొని మంత్రముగ్ధులై పూజలు నిర్వహించి వడిబియ్యం, బోనాలు సమర్పించారు. ఆలయ కమిటీ పెద్దలు, దాతలు కె.ఛాయాదేవి, యం.రామాంజినమ్మ, బి.లక్ష్మిదేవి, పి.పవన్‌కుమార్, ఎస్.చంద్రకళ తదితరులకు ఆలయ కమిటీ కృతజ్ఞతలు తెలిపింది. భక్తులకు తీర్థ ప్రసాదాలతో మధ్యాన్నం అన్నదానం నిర్వహించారు.

# ఉరవకొండలో భక్తిశ్రద్ధలతో గురుపూర్ణిమ పర్వదిన వేడుకలు

**-షిరిడిసాయి బాబా ఉత్సవ మూర్తికి నాణేలతో తులభారం**

**ఉరవకొండ, జూలై 10 ప్రభాతవార్త**





షిరిడిసాయిబాబా ఉత్సవమూర్తికి నాణేలతో తులాభారం నిర్వహిస్తున్న దృశ్యం

ఉరవకొండలో ప్రత్యేకాలంకరణలో షిరిడిసాయిబాబా మూలవిరాట్



గురు దత్తాత్రేయునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన దృశ్యం

గురువే దైవమని గురువు ద్వారానే మోక్షం పొందగలమని సర్వశాస్త్రాలు చెబుతున్న సత్యంగా పేర్కొంటూ స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం ఆషాడ మాసం గురుపూర్ణిమ పర్వదినాన్ని గురువారం ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఉరవకొండ పట్టణంలోని స్థానిక షిరిడిసాయి బాబా తదితర ఆలయాలు భక్తులతో పొటెత్తి కనిపించింది. గురువులకే గురువు జగద్గురువైన సమర్థ సద్గురు సాయినాధున్ని దర్శించుకొని పూజించడానికి భక్తులు ఎగబడ్డారు. తెల్లవారుజాము మొదలు రాత్రి వరకు నిత్యపూజా కార్యక్రమాలతోపాటు స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. తెల్లవారుజామున మేలు కొలుపు, కాకడ హారతి మొదలు పంచామృతాభి, జలాభిషేకాలు, విష్ణుసహస్రనామ పారాయణ, శ్రీ సూక్తము, పురుషసూక్తము, సాయి అష్టోత్తర శతనామావళి పారాయణం, లఘుఆరతి, విఘ్నేశ్వరునికి, గురుదత్తాత్రేయునికి అభిషేకం అనంతరం షిరిడిసాయి బాబా ఉత్సవ విగ్రహానికి నాణెములతో తులాభారము, హోమ కార్యక్రమాలు కొనసాగాయి. మధ్యాన్నం ఆరతి అనంతరం నారాయణసేవ అన్నదాన కార్యక్రమం జరుగగా భక్తులు ఎగబడ్డారు. సాయంత్రం సంధ్యా ఆరతి, రాత్రి పవలింపు సేవ (షేజ్ ఆరతి) కార్యక్రమాలు జరిగాయి.

# విద్యార్థుల భవిష్యత్తు...ఆ ఇద్దరి చేతుల్లోనే

**- మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్‌లో...ఏఎన్‌కె డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ టెంపుల లక్ష్మినారాయణ**

**- ఎస్ఏపిఎస్ జూనియర్, ఏఎన్‌కె డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమాలు**



సమావేశంలో మాట్లాడుతున్న కరస్పాండెంట్

**గోరంట్ల, జూలై 10 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రస్థాయిలో ఒకే రోజు అన్ని విద్యాసంస్థల్లో మెగా పేరెంట్స్ టీచర్ మీట్ కార్యక్రమంలో భాగంగా గురువారం పట్టణంలోని ఎస్ఏపిఎస్ ఎయిడెడ్ జూనియర్ కళాశాల, ఏఎన్‌కె డిగ్రీ కళాశాల



సమావేశానికి హాజరైన విద్యార్థులు, తల్లిదండ్రులు

ఆధ్వర్యంలో కరస్పాండెంట్ కెంపుల లక్ష్మినారాయణ, ప్రిన్సిపాల్ డాక్టర్ సూర్యనారాయణ నేతృతంలో ఘనంగా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు, టీచర్లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ప్రసంగించారు. ఏర్పాటు చేసిన సమావేశంలో కరస్పాండెంట్ కెంపుల లక్ష్మినారాయణ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు తల్లిదండ్రుల చేతుల్లో వున్నప్పటికీ వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసేది మాత్రం ఉపాధ్యాయులే అన్నారు. ఒక విద్యార్థి ఉన్నత చదువులు చదివి అత్యున్నత ఉద్యోగాలు సాధించాడు అంటే దాని వెనుక చదువు చెప్పిన ఉపాధ్యాయులు వారిని పెంచిన తల్లిదండ్రులదే ఘనత అని పేర్కొన్నారు. మునుపెన్నడూ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వడం అభినందనీయమని ప్రశంసించారు. ఈ కార్యక్రమాల్లో అధ్యాపకులు సురేష్, రామకృష్ణ, రామాంజనేయులు, నరసింహులు, జయప్రకాష్, వాల్మీకి నరసింహులు, విద్యార్థుల తల్లిదండ్రులు, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయంలో మీ సేవలు మరువలేము

**- నార్సింపల్లి సచివాలయంలో ఐదు మంది ఉద్యోగులకు సన్మానం, వీడ్కోలు**



ఉద్యోగులను సన్మానిస్తున్న నాయకులు

**గోరంట్ల, జూలై 10 ప్రభాతవార్త**

గోరంట్ల మండలంలోని నార్సింపల్లి సచివాలయంలో గత ప్రభుత్వ కాలం నుండి సచివాలయం ఉద్యోగులుగా పని చేస్తూ ప్రస్తుతం బదిలీ అయిన నేపథ్యంలో స్థానిక నాయకులు గురువారం ఘనంగా వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బదిలీ ఉద్యోగులైన ప్రకాష్, పవన్‌కుమార్, లావణ్య, నీరజ, సుశీలమ్మలకు స్థానిక నాయకులు, మాజీ సింగిల్‌విండో అధ్యక్షులు నార్సింపల్లి రఘురామిరెడ్డి, ఎర్రబల్లి పద్మనాభరెడ్డి, పోతుల రామకృష్ణారెడ్డిల ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బదిలీ ఉద్యోగులను శాలువాలు, పూలమాలలతో సన్మానించి గత ప్రభుత్వ కాలం నుండి ప్రజలకు వారు చేసిన సేవలు గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి శ్రీరాములు, గంగాధర, మాజీ డీలర్ వెంకటరెడ్డి, శ్రీనివాసులు, నరసింహారెడ్డి, బాలు, నంజిరెడ్డి, చిన్నపరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మోడీ పాలనకు మద్దతుగా పార్టీలో చేరుతున్నాం

**- బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ ఆధ్వర్యంలో పార్టీలో చేరిక**



జిల్లా అధ్యక్షుని సమక్షంలో పార్టీలో చేరుతున్న మహిళలు

**గోరంట్ల, జూలై 10 ప్రభాతవార్త**

భారతీయ జనతా పార్టీ శ్రీసత్యసాయి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ సమక్షంలో గోరంట్ల పట్టణానికి చెందిన పార్వతిబాయి, లక్ష్మీ, శాంతమ్మలతో పాటు పలువురు మహిళలు భారతీయ జనతా పార్టీలోకి చేరారు. వారికి బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ కండువా కప్పి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించారు. ప్రధాని నరేంద్రమోడి పాలనకు ప్రభావితమై జిఎం శేఖర్‌పై వున్న అభిమానంతో పార్టీలోచేరామని వారుపేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు బోయ లక్ష్మినారాయణ, అసెంబ్లీ కన్వీనర్‌మేదరశ్రీనివాసులు, ప్రధానకార్యదర్శి భజంత్రీశంకర, జయరాంనాయక్, మహిళా నాయకురాలు రామాంజినమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో జూనియర్ అసిస్టెంట్ మృతి

**గుత్తి, జూలై 10 ప్రభాతవార్త**



అనిల్ (ఫైల్‌ఫోటో)

పట్టణంలోని మాల్ట్‌స్మిత్ ఉన్నత పాఠశాలలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న అనిల్ (46) అనారోగ్యంతో మృతి చెందాడు. ఎంఎస్ ఉన్నత పాఠశాలలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న అనిల్ గత కొంతకాలంగా అనారోగ్యం బారినపడి మృతి చెందినట్లు పాఠశాల యాజమాన్యం తెలిపారు. ఆయన మృతి పట్ల పాఠశాల సిబ్బంది వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తపరిచారు. అలాగే కళాశాల కరస్పాండెంట్ కిరణ్, హెచ్‌ఎం కిరణ్, తదితరులు మృతుని కుటుంబానికి సానుభూతి తెలిపారు.

# మంత్రి సవితమ్మ చొరవతో బెల్లాలచెరువు చంద్రకు సింగిల్ విండో చైర్మన్ పదవి

**-కృతజ్ఞతగా మంత్రిని సన్మానించిన వాల్మీకి నేత చంద్ర**

**గోరంట్ల, జూలై 10 ప్రభాతవార్త**



చంద్రను అభినందిస్తూ మిఠాయి తినిపిస్తున్న మంత్రి

రాష్ట్ర బిసి సంక్షేమ శాఖామంత్రి సవితమ్మ ఆశీస్సులతో గోరంట్ల మండలం పాలసముద్రం సింగల్ విండో అధ్యక్షులుగా బెల్లాల చెరువు చంద్ర (జయచంద్ర)ను నియమించినందుకు ఆయన మంత్రి సవితమ్మ, భర్త వెంకటేశ్వరరావును మర్యాద పూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలియచేశారు. ఈ సందర్భంగా చంద్రకు మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోరంట్ల మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటిన విద్యార్థులు ఉపాధ్యాయులు

**అగళి, జులై 10 ప్రభాతవార్త**



మొక్కలు నాటుతున్న దృశ్యం

అగళి కెజిఎ గుప్తా పాఠశాల, కళాశాల విద్యార్థులు పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటారు. విద్యార్థులు మొక్కలు నాటడంతో పాటు వాటిని దత్తత తీసుకున్నారు. వాటికి నీరు పోసి పెంచే బాధ్యతను వారు తీసుకున్నారు. మెగా పేరెంట్స్ టీచర్స్ ఆత్మీయ సమావేశానికి విద్యార్థుల తల్లిదండ్రులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, కరస్పాండెంట్ హనుమంతరాయప్ప, ప్రిన్సిపాల్ రఘురామ్, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు హాజరయ్యారు.

# జేబీపీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా రమావత్ రామప్పనాయక్

**-పార్టీ అధ్యక్షుడు జడ శ్రవణ్‌కుమార్ నుండి నియామక పత్రం**

**ఉరవకొండ, జూలై 10 ప్రభాతవార్త**



నియామక పత్రం అందుకొంటున్న రమావత్ రామప్పనాయక్

జై భీమ్‌రావు భారత్ పార్టీ (జేబీపీ) అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఉరవకొండ మండలం రాకెట్ల తండాకు చెందిన రమావత్ రామప్పనాయక్ నియమితులయ్యారు. విజయవాడలోని జేబీపీ కార్యాలయంలో పార్టీ అధ్యక్షులు జడ శ్రవణ్‌కుమార్ చేతుల మీదుగా గురువారం ఆయన నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా రమావత్ రామప్పనాయక్ విలేఖరులతో మాట్లాడుతూ తనపై నమ్మకముంచి అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానన్నారు. పార్టీ అధ్యక్షులు జడ శ్రవణ్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# పూర్ణానందస్వామి ఆలయంలో ఘనంగా గురుపూర్ణిమ వేడుకలు

**-కొనసాగిన అభిషేకాలు, మహామంగళ హారతి కార్యక్రమాలు**

**ఉరవకొండ, జూలై 10 ప్రభాతవార్త**



పట్టణంలోని కణేకల్లు రోడ్డులోగల భువనేశ్వరి ఆలయంలో స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం ఆషాడ గురు పూర్ణిమ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఉదయం పూర్ణానందస్వామివారి విగ్రహానికి ఉదయం విశేష అభిషేకం, శ్రీసూక్త పూజలు, పారాయణం, అశర్థచెట్టుకు ఒడిబియ్యం సమర్పణ, అలంకరణ అనంతరం మహా మంగళహారతి కార్యక్రమాలు కొనసాగాయి. దాస రమ అనే భక్తురాలి ఆధ్వర్యంలో దీప పూజలు జరిగాయి. పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్దఎత్తున స్వామివారిని దర్శించుకోగా వారికి ఆలయ కమిటీ తీర్థ ప్రసాదాలు, అన్నదానం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మెన్ గవ్వల సోమశేఖర్, సభ్యులు రమేష్, దాస నాగభూషణం, బసవరాజు, బాబు, వెంకోబరావు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రన్న తోనే సంక్షేమం, అభివృద్ధి

**మడకశిర టౌన్ జులై 10 ప్రభాతవార్త**



ప్రజలకు కరపత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోనే కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమంతో పాటు అభివృద్ధిలో దూసుకుపోతోందని ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు అన్నారు. గురువారం మండల పరిధిలోని బుల్లసముద్రం గ్రామంలోఖి సూపరిపాలనలో తొలిఅడుగు అనే కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజు మాజీ ఎమ్మెల్సీ గుండమల తిప్పేస్వామిలు మాట్లాడుతూ: ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామన్నారు. అర్హులైన వారికి ఉచితంగా వంట గ్యాస్ సిలిండర్లు అందజేస్తున్నామ న్నారు.ఇంటిలో ఎంతమంది విద్యార్థులు ఉన్న తల్లికి వందనం పథకం ద్వారా నగదు చెల్లిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జైపాల్, మండల అధ్యక్షుడు నాగరాజు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.





అనంతపురంలోని హెచ్ఎల్సీ కెనాల్ పక్కన ఉన్న కొల్హాపూర్ మహాలక్ష్మి ఆలయంలో గురువారం సాయంత్రం గురు పౌర్ణమి దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న భక్తులు

